డా॥ బి. వి. పట్టాభిరామ్

# ఎదగడానికి 7 మెట్లు

6

ఆత్మవిశ్వాసం

స్వయంకృషి


దేశభక్తి

ఆత్మాభిమానం

మనోబలం

పట్టుదల

క్రమశిక్షణ



398.6922
పట్టాబి-ఎదగ
128514

## స్వయంకృషి

ఎమెస్కో

# స్వయంకృషి

అనగా అనగా


గంగానది ఆవల ఒడ్డునున్న పాఠశాలకు పిల్లలందరూ పడవలో వెళ్తున్నారు. ఒక పిల్లవాడు మాత్రం పుస్తకాలను తలపై కట్టుకుని నదిలో ఈదుతూ పడవతో పోటీపడుతూ వెళ్తున్నాడు. ఒడ్డు చేరాక ఒక పెద్దమనిషి అతనితో "ఎందుకు బాబూ అంత కష్ట పడుతున్నావు? పడవ మనిషికి ఇవ్వటానికి డబ్బులు లేవా? నేను ఇవ్వనా?" అని అడిగాడు

360.122
C.82476



ఆ అబ్బాయి వద్దన్నాడు అవసరం లేకుండా ఇతరుల సహాయం తీసుకోవడం తనకు ఇష్టంలేదని స్పష్టంగా చెప్పాడు ఆ అబ్బాయి ఆత్మాభిమానం చూసి అడిగిన పెద్దమనిషి చాలా ఆశ్చర్యపోయాడు కానీ ఆ ఆత్మాభిమానంతో అతను సాధించిన విజయాలు అతన్ని భారత ప్రధానమంత్రిని చేస్తాయని మాత్రం అతను ఊహించలేదు ఆ అబ్బాయి పేరు లాల్ బహదూర్ 1904 అక్టోబర్ 2న జన్మించాడు

అదేరోజు గాంధీజీ జన్మదినం కావటం విశేషం



లాల్‌బహుదుర్ తండ్రి శారదా ప్రసాద్‌రాయ్  లాల్‌బహుదూర్ పుట్టిన ఏడాదిన్నరకే తండ్రి మరణించటంతో తల్లి, ఇద్దరు అక్కలతో తాతగారింటికి చేరుకున్నాడు

లాల్‌బహుదుర్ తాతగారింట భయభక్తులతో పెరిగాడు  ఎవరూ తనని ఒక మాట అనకుండా అన్ని పనులు చకచకా చేసుకుంటూ ఇంట్లో తల్లికి సాయపడుతూ బడికి వెళ్ళేవాడు



తల్లి అక్కడా ఇక్కడా పనిచేస్తూ, కొడుకుని చదివించుకోవాలనుకునేది కానీ ఆదాయం సరిపోయేది కాదు  పేదరికం అతని ఎదుగుదలకు అడ్డంకాలేదు  చిన్నప్పుడే మనదేశ సంస్కృతి గురించి, చరిత్ర గురించి తాతగారి దగ్గర తెలుసుకున్నాడు  తాతగారి కుటుంబంమీద ఆధారపడడం అనే అభిప్రాయం కలగకుండా ఇంట్లో అందరికీ సహాయపడుతూ ఉండేవాడు  స్నేహితుల పుస్తకాలు తీసుకుని వాటిల్లో పారాలు జాగ్రత్తగా చదువుతూ వాళ్ళకి ఇబ్బంది లేకుండా ప్రవర్తించేవాడు



బడిలో పిల్లలు ఇంటర్వెల్ సమయంలో బయట బళ్ళలో అమ్మే తినుబండారాలు తింటూ, రంగు రంగు డ్రింకులు తాగుతూంటే, లాల్ బహదూర్ తరగతిలో కూర్చుని నోట్సు రాసుకునేవాడు


సాటి విద్యార్థులు గేలి చేస్తూ నీ దగ్గర అవి తినటానికి డబ్బులు లేవా? అని అడిగినప్పుడు "లేక కాదు అటువంటి చిల్లర తిళ్ళు ఆరోగ్యానికి మంచిదికాదు నేను తాతగారింట్లో కడుపునిండా తిన్నాను" అని అభిమానంతో చెప్పేవాడు



ఒకసారి పారశాలలో ఉపాధ్యాయుడు ఎందుకింత కష్టపడి చదవడం? ఏ కూలో నాలో చేసుకుని బతకొచ్చు కదా? అని అన్నాడు

దానికి అతడు "కాల్లో ముల్లు గుచ్చుకుంటే కాలు తీసెయ్యాలా? పేదరికం ఉందని చదువు మానెయ్యాలా? నేను మీ ముందు చేయి చాచటం లేదు కదా! నన్ను చదువుకోనివ్వండి" అన్నాడు ఉపాధ్యాయుడు ఎంతో సిగ్గుపడి వెళ్ళిపోయాడు

తరువాత ఆ ఉపాధ్యాయుడికి లాల్ బహుదుర్ మీద ఎంతో అభిమానం ఏర్పడింది ఆయన తన తోటి ఉపాధ్యాయులతో లాల్‌బహుదుర్ గురించి చెప్పాడు ఉపాధ్యాయులందరూ లాల్‌బహుదుర్ ఆత్మాభిమానం చూసి అతనికి చదువుకోవడంలో బాగా సహాయం చేసేవారు



ఆ విధంగా ఎన్ని సమస్యలెదురైనా వాటికి అదరక, బెదరక కష్టపడి పారశాల చదువు పూర్తి చేశారు ఆ సమయంలో మహాత్మాగాంధీ సహాయ నిరాకరణ ఉద్యమానికి పిలుపునిచ్చారు చిన్నప్పటినుంచి బ్రిటీషువాళ్ళు మనదేశాన్ని పరిపాలించడం పట్ల లాల్‌బహుదుర్‌కి వ్యతిరేకత ఉండేది


ఆత్మాభిమానంకల వాళ్ళెవ్వరూ పరాయి దేశస్థులు తమని పాలించడానికి అంగీకరించరు ప్రాణాలొడ్డి అయినా మనం స్వాతంత్ర్యం సంపాదించుకోవాలి అని తన స్నేహితులతో పదేపదే చెప్పేవాడు.

గాంధీగారి పిలుపుతో సహాయనిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నాడు.



చదువులేకపోవడంవల్ల భారతీయులు తెల్లదొరలను వ్యతిరేకించలేక పోతున్నారని లాల్‌బహదుర్ భావించాడు స్వాతంత్ర్యోద్యమంలో ఉపయోగకరమైన పాత్రను పోషించాలంటే ముందుగా చదువుకోవాలని నిర్ణయించుకున్నాడు ఉన్నత విద్య కోసం కాశీ విద్యాపీఠంలో చేరాడు అక్కడే శాస్త్రి అనే పట్టా అందుకున్నారు ఆనాటి నుండి లాల్‌బహదూర్ శాస్త్రి అయ్యారు అక్కడే అతనికి స్వాతంత్ర్య సమరయోధులనెందరినో కలుసుకునే అవకాశం లభించింది







వారి నుండి పొందిన స్ఫూర్తితో
సాంఘిక సేవా కార్యక్రమాల్లో
పాలుపంచుకోవడం ప్రారంభించాడు
బానిసత్వంనుంచి బయటపడాలంటే
భారతీయులందరిలో ఆత్మాభిమానాన్ని రేకెత్తించాలని
భావించాడు దానికోసం దళితులను,
వెనకబడినవారిని కలిసి, వారికి శుచి, శుభ్రత నేర్పి,
విద్యాబుద్ధులు నేర్పించసాగాడు

ఒక మురికివాడలో చెత్తాచెదారం పేరుకుపోయి, దుర్వాసన వచ్చినప్పుడు శాస్త్రి అక్కడి వారిని శుభ్రం చేసుకోమని చెప్పాడు దానికి వారు పెద్దగా స్పందించలేదు శాస్త్రి వెంటనే ఒక చీపురు తీసుకుని స్వయంగా ఊడ్చటం మొదలుపెట్టాడు అంతే మిగతా వారంతా తలో చీపురు పట్టుకుని సాయంత్రానికి పేటనంతా అద్దంలా చేసారు

ఆవిధంగా నిరుపేదల్లో కూడా చైతన్యం తీసుకువచ్చిన శాస్త్రికి ఇటు ప్రజల్లో, అటు నాయకుల్లో మంచి గుర్తింపు వచ్చింది






ఆయన ప్రచారం కొరకు ఏనాడు పాటుపడక పోవటం, పత్రికల వారిని దూరంగా ఉంచటం కూడా ప్రజల్ని ఆకర్షించింది దాంతో ఉత్తర ప్రదేశ్ రాజకీయాల్లో చురుకుగా పాల్గొనే అవకాశం వచ్చింది

నిజాయితీకి మారుపేరైన శాస్త్రి, గాంధీజీ, నెహ్రూ, లాలాలజపతిరాయ్, గోవింద వల్లభ్‌పంత్‌లకు ఆత్మీయుడయ్యారు

ఇంతటి ఆత్మాభిమానం, నిజాయితీ కలవారు దేశంలో పదిశాతం ఉంటే చాలు, తెల్లదొరలు తోకముడిచి పారిపోయేలా చేయవచ్చు అని గోవింద వల్లభ్ పంత్ బహిరంగ సభలో అన్నారు


అటువంటి వారి శ్రమ, దీక్ష, పరిశ్రమలతో మనకు 1947లో స్వాతంత్రం లభించింది "తెల్లవారు వెళ్ళిపోయారు, కాబట్టి నేను లక్నోలో సేవాకార్యక్రమాలు చూసుకుంటాను" అని ప్రకటించినప్పుడు, నెహ్రూ వారించారు "మీలాంటి వాళ్ళు మాతోనే ఉండాలి మీరు లేకపోతే మేము లేము" అని ఢిల్లీలోనే ఉంచారు



నెహ్రూ క్యాబినెట్‌లో లాల్ బహదూర్ శాస్త్రి రైల్వే మంత్రిగా చేస్తూండగా 1956లో అరియలూరులో రైలు ప్రమాదం జరిగింది

అది తను పదవిలో ఉండగా జరిగింది కాబట్టి, రాజీనామా చేయటం నైతిక బాధ్యత అని మంత్రివర్గంనుండి తప్పుకున్నారు ఎవరు ఎంత చెప్పినా వినలేదు అటువంటి విలువలు ఇప్పుడు రాజకీయాల్లో ఉండటం మంచిది

1964లో నెహ్రూ మరణానంతరం లాల్‌బహదూర్ శాస్త్రిని అత్యంత ప్రతిష్ఠాకరమైన ప్రధానమంత్రి పదవి వరించింది అంతటి ఉన్నత పదవిలో ఉన్నా మామూలు బట్టలు, ఆకుజోళ్ళు, పాత కళ్ళజోడు వదలలేదు



ఆయన ప్రధానిగా ఉండగా  భారతదేశంపై పాకిస్థాన్ యుద్ధం ప్రకటించింది  ఆయన 'జై జవాన్–జై కిసాన్' అనే నినాదాన్ని ఇచ్చి భారతదేశంలో రైతులు, సైనికులు, కార్మికులు ఇలా అన్నివర్గాల్లో ప్రేరణ కలిగించారు  దేశం ఒకటిగా లాల్‌బహుదుర్ వెంట నడిచింది  ఆనాడు భారత ప్రజల్లో ఆయన రేకెత్తించిన ఆత్మాభిమానంవల్లే ప్రజలంతా ఒకటిగా యుద్ధోన్మాదాన్ని ఎదుర్కొన్నారు

లాల్‌బహుదుర్ మరణించినా ఆయన కలిగించిన ఆత్మాభిమాన స్ఫూర్తితోనే దేశం ఈరోజుకీ ఒకటిగా ఉంది

128574



# ఎదగడానికి ఏడుమెట్లు

ఎంత అందమైన బంగారు నగకైనా తయారీ సమయంలో కొలిమిలో కాలక తప్పదు. ఆపైన సుత్తి దెబ్బలు, సూది పోడుపులు కూడా తప్పవు. అప్పుడే అది అందమైన ఆభరణం అవుతుంది.

అదేవిధంగా బాలబాలికలు విజయం సాధించాలంటే ఏడు లక్షణాలు అలవాటు చేసుకోవాలి.

ఏ వ్యక్తికైనా విజయానికి మొదటి మెట్టు **క్రమశిక్షణ**. క్రమశిక్షణ కలవారు ఏ పనినైనా సాధించగలరు. దానికి తోడు **పట్టుదల** ఉంటే ఇక తిరుగులేదు.

విజయసాధనలో కొన్ని సమస్యలు తప్పవు. అదరక, బెదరక **మనోబలంతో** ముందుకు సాగాలి. కష్టాలు కలిగినప్పుడు ప్రయత్నం విరమించకూడదు. నిరుత్సాహపడకూడదు.

ఎన్ని అవాంతరాలు వచ్చినా **ఆత్మాభిమానం** వదలకూడదు. మన విలువలు కాపాడుకోవాలి.

మనదేశానికి మనమేం చెయ్యగలమో ఆలోచించి **దేశభక్తి**తో ముందుకు సాగిపోవాలి.

విజయం అనేది గమ్యంకాదు. అదొక నిరంతర ప్రయాణం.

అందుకే ప్రతిక్షణం **స్వయంకృషి**తో ఎవరికివారే ప్రేరణ కలిగించుకుంటూ సాగిపోవాలి.

విజయానికి చివరి మెట్టు అయిన **ఆత్మవిశ్వాసం** మీ వైఖరిగా మారి చివరకు విజయం సాధించగలరు. విజయం మీదే.

ఎప్పుడూ మీతోనే ఉండే మీ



Edhagadaniki Edu metlu-6
**SWAYAMKRUSHI**
by
**Dr. B.V. Pattabhi Ram**

First Published in June, 2005
Artwork by **Srikhar**
Designed by **Purushoth Kumar**
Printed at **Sai Srinivasa Printers**, Hyd
Published by **EMESCO BOOKS**
Eluru Road, VIJAYAWADA-2
Ph : 0866- 257 7498

Price : Rs.30/-

360.822